
సోదరి సకలమ్మ నివాసంలో సోదరీమణులను ఓదార్చుతూ భావోద్వేగానికి గురైన కేసీఆర్


మునీరాబాద్ వైకుంఠధామం వద్ద సోదరి అంత్యక్రియల్లో పాల్గొన్న కేసీఆర్, చిత్రంలో కేటీఆర్, హరీశ్‌రావు, రవిచంద్ర, దామోదర్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

# సోదరి అంత్యక్రియల్లో కేసీఆర్

**సకలమ్మ కుటుంబసభ్యులను ఓదార్చిన మాజీ సీఎం**

**అంతిమయాత్రలో పాల్గొన్న కేటీఆర్, హరీశ్, కవిత**

మేడ్చల్, జనవరి25 (నమస్తే తెలంగాణ): సోదరి చీటి సకలమ్మ అంత్యక్రియల్లో కేసీఆర్ పాల్గొన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం రాత్రి మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో కేసీఆర్ శనివారం సోదరి నివాసప్రాంతమైన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌కు చేరుకొని పార్థివదేహానికి నివాళులర్పించారు. మునీరాబాద్‌కు చెందిన వైకుంఠ ధామంలో అంత్యక్రియలు పూర్తయ్యే వరకు కేసీఆర్ అక్కడే ఉన్నారు. సకలమ్మ కుటుంబసభ్యులను ఓదార్చారు. అంతిమయాత్రలో సకలమ్మ పాడెను హరీశ్‌రావు మోశారు. అంత్యక్రియలకు కేటీఆర్, కవిత, రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్‌రావు, రవిచంద్ర, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌కుమార్, బాల్క సుమన్, జీవన్‌రెడ్డి, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, నందికంటి శ్రీధర్ హాజరయ్యారు.

# గుండెగుండెకూ గణతంత్ర ఫలాలు చేరాలి

- **బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్**

హైదరాబాద్, జనవరి 25 (నమస్తే తెలంగాణ): గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక, స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 ఏండ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలకు ఈ సందర్భంగా కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాద మౌలిక విలువలను అనుసరిస్తూ, రాజ్యాంగస్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతీఒక్కరం ప్రతినబూనుదామని ఆయన పిలుపునిచ్చారు. పరాయి పాలనలో మగ్గిన భారతదేశానికి వెలకట్టలేని త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్య ఫలాలు ప్రతి గడపకూ చేరిననాడే రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చినవారం అవుతామని కేసీఆర్ తెలిపారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు సమాన భాగస్వామ్యం దక్కేలా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలుగన్న సమసమాజ సాధనకు పాలకులు మరింత కృషి చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. కులం, మతం, ప్రాంతం, లింగం సహా ఎటువంటి వివక్ష లేకుండా మనుషులందరూ ఆత్మగౌరవంతో జీవిస్తూ సమాన హక్కులను పొందే దిశగా పౌరులుగా మన కర్తవ్యాలను, బాధ్యతలను నిర్వర్తిస్తూ పటిష్ఠంగా రాజ్యాంగం అమలయ్యేందుకు ప్రతీ పౌరుడు కృషి చేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# వికసిస్తా.. విరుచుకుపడతా

- కరీంనగర్ కలెక్టర్ 'పోస్ట్' కలకలం
- ఇన్‌స్టాలో ఎమోషనల్ పోస్ట్?
- అధికారవర్గాల్లో హాట్‌టాపిక్?
- ప్రొటోకాల్ విషయంలో పొంగులేటి ఆగ్రహం నేపథ్యంలో చర్చనీయాంశం
- జాతీయ మహిళా కమిషన్‌కు బక్క జడ్సన్ ఫిర్యాదు



కరీంనగర్, జనవరి 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): 'వాట్ ఆర్‌యూ డూయింగ్.. కామన్ సెన్స్ ఉండదా? ఏమిటిది ఒక పద్ధతి లేదు.. పాడు లేదు.. ఎస్పీ (సీపీ) ఎక్కడ?' అంటూ కరీంనగర్ మహిళా కలెక్టర్ పమేలా సత్పతిపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేయడం చర్చనీయాంశమైంది. మహిళా కలెక్టర్ అని కూడా చూడకుండా మంత్రి మాటలు ఉద్యోగుల్లో హాట్‌టాపిక్‌లా మారగా కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఇన్‌స్టాలో పెట్టిన ఎమోషనల్ పోస్ట్ కలకలం రేపుతున్నది. పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై సామాజిక ఉద్యమకారుడు బక్క జడ్సన్ జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయడం చేశారు.

**ఆగ్రహం వ్యక్తం చేసిన పొంగులేటి!**

కరీంగనర్‌లో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడక్కడ తోసుకున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో సీపీ మహంతి ప్రొటోకాల్ పాటించలేదని మంత్రులు చిన్న బుచ్చుకున్నారు. బీజేపీ నాయకులు అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదే సమయంలో తోపులాట జరిగి.. ఓ గన్‌మన్ మంత్రి పొంగులేటిపై పదే పదే పడడంతో ఆగ్రహించారు. ఆగ్రహించిన పొంగులేటి.. 'వాట్స్ దిస్. కామన్ సెన్స్ ఉందా? ఎక్కడ మీ ఏసీపీ? ఎక్కడ సీపీ? అని కలెక్టర్ ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏర్పాట్ల విషయంలో కలెక్టర్ ఎంత జాగ్రత్తగా ఉన్నా మంత్రి అసంతృప్తి, ఆగ్రహంతో మాట్లాడిన మాటలు ఆమెను బాధించాయని బీజేపీ నాయకులు పేర్కొంటున్నారు. మంత్రి మాటలు ఉద్యోగుల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. శనివారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని ప్రతీ కార్యాలయంలోనూ ఇదే చర్చ జరిగింది. ఒక మహిళా కలెక్టర్‌పై మంత్రి అంత ఆగ్రహంగా మాట్లాడడంపై చర్చించుకున్నారు. పోలీసుల వల్ల తనకు పదిమందిలో పరాభవం ఎదురైందన్న భావనతో కలెక్టర్ ఆవేదనకు లోనయ్యారని కలెక్టరేట్ సిబ్బంది వ్యాఖ్యానిస్తున్నారు. శుక్రవారం ఘటన మేడంను తీవ్రంగా బాధించి ఉంటుందని, రోజంతా ముభావంగా ఉన్నారని పేర్కొన్నారు.

**ఇన్‌స్టాలో కలెక్టర్ ఎమోషనల్ పోస్ట్**

ఈ విషయంపై వివిధ రకాల చర్చలు జరుగుతున్న నేపథ్యంలో కలెక్టర్ ఇన్‌స్టాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'నేను మహిళను. సందర్భానికి తగినట్టు ఉంటాను. మండిపడగలను, వికసించగలను, విరుచుకుపడగలను, గడ్డకట్టిపోగలను, అవసరమైతే కరిగిపోగలను' అంటూ ఆంగ్లంలో పోస్ట్ చేశారు. ఈ పోస్టు కొన్ని నిమిషాల్లోనే సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పలు మీడియాలోనూ వార్తగా వచ్చింది. ఈ పోస్ట్ కొద్ది గంటల్లో మళ్లీ కలెక్టర్ ఇన్‌స్టా ఖాతాలో కనిపించలేదు.

**పొంగులేటిపై సీఎంవో చర్యలు:వర్ధన్నపేట ఎమ్మెల్యే**

కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిపై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై సీఎంవో చర్యలు తీసుకుంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. హనుమకొండలో కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్‌ను కామన్‌సెన్స్ ఉందా.. అనడంపై సీఎంవో విచారణ చేపడుతుందని చెప్పారు.

# లక్ష్యాన్ని చేరిన యాదాద్రి పవర్‌ప్లాంట్

**రెండో యూనిట్ నుంచి 811 మెగావాట్ల విద్యుత్.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం**

దామరచర్ల, జనవరి 25: కేసీఆర్ కలల సౌధం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో ఏర్పాటు చేసిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ లక్ష్యాన్ని చేరుకున్నది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 30వేల కోట్లతో ఏర్పాటు చేసిన 4 వేల మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో మొదటగా రెండో యూనిట్ పని ప్రారంభించింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పనులు పూర్తిచేసుకొన్న రెండో యూనిట్ కొన్ని పరిస్థితుల కారణంగా వాయిదా పడింది. నిరుడు డిసెంబర్ 7న సీఎం రేవంత్‌రెడ్డి రెండో యూనిట్‌ను ప్రారంభించారు. శనివారం రెండో యూనిట్ నుంచి 811.9 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. 807.14 యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. పవర్‌ప్లాంట్‌లోని మిగతా నాలుగు యూనిట్ల పనులు కొనసాగుతున్నాయి. ప్లాంట్ నుంచి 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నదని సీఈ సమ్మయ్య తెలిపారు.




- **పెన్షన్ డబ్బుల కోసం వృద్ధుల తిప్పలు**



నిజామాబాద్ జిల్లా, జక్రాన్‌పల్లి మండలం, తొర్లికొండ జీపీలో పెన్షన్ డబ్బులు ఇస్తున్నారని తెలుసుకున్న వృద్ధులు.. పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. అయితే అప్పటికే భోజన సమయం అయ్యిందని వెళ్లిన అధికారులు.. రెండు గంటలపాటు రాలేదు. దీంతో వృద్ధులు ఎండలో నిలబడే శక్తి లేక బ్యాంకు, పోస్టాఫీస్ ఖాతా బుక్కులను వరుస క్రమంలో పెట్టి కూర్చున్నారు.

*- ఫొటోగ్రాఫర్, నిజామాబాద్*


## కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

## శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy,
Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439



| వధువు కావలెను | వరుడు కావలెను |
| --- | --- |
| ★రెడ్డి:28 Yrs, 5'10", MBBS, PG, Doctor, 25 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన any PG చేసిన వధువు కావలెను. 9246960888 | ★రెడ్డి:26 Yrs, 5'4", MBBS, MS, Doctor, 40 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన MS చేసిన వరుడు కావలెను. 9246960888 |
| ★రెడ్డి:27 Yrs, 5'8", B.Tech (IIT), Sr. Design Engineer, 27 Lakhs P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9010051444 | ★రెడ్డి:30 Yrs, 5'7", B.Tech, MS, Data Processing Engineer, USA, 200K P/A (Green Card), 50 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★కాపు:28 Yrs, 5'10", B.Tech, Sr.Software, Bangalore, 28 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★కాపు:28 Yrs, 5'7", B.Tech., Software, 9 Lakhs P/A గల Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★మున్నూరుకాపు:29 Yrs, 5'9", MBBS, MS, (General Surgery), Doctor, 40 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★మున్నూరుకాపు:28 Yrs, 5'4", MBBS, MD, Doctor గల Well Settled వధువుకు తగిన MD Doctor వరుడు కావలెను. 9010051444 |
| ★పద్మశాలి:29Yrs, 5'7", B.Tech, MS, Sr. Software, USA, H1B, (Full Time Job), 150K P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★పద్మశాలి:25 Yrs, 5'3", MBA, Analyst, 35000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★ముదిరాజ్:32 Yrs, 5'10", B.Tech, Central Govt. Job, Hyd (Sr. Asst.) 1 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★గౌడ్స్:35 Yrs, 5'5", MBBS, PG, Doctor గల Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999 |
| ★గౌడ్స్: 30 Yrs, 5'8', B.Tech, Software, TCS, 16 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444 | ★ముదిరాజ్:27 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 25,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★ గంగపుత్ర:27 Yrs, 5'7", B.Tech., Software, Hyd, 20 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599 | ★నాయీబ్రాహ్మిణ్స్: 30 Yrs, 5'5", MBA, Job, 50,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★మాదిగ (హిందూ): 30 Yrs, 5'6", B.Tech, Software, 80,000/- P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888 | ★మాదిగ (హిందూ): 32 Yrs, 5'3", B.Tech, SWE, Hyd, 1 Lack P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★బ్రాహ్మిణ్స్ (2nd Match):30 Yrs, 6 Ft, BE, Sub Divisional Engineer, 1 Lakhs P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229 | ★విశ్వబ్రాహ్మిణ్స్ (2nd Match): 30 Yrs, 5'4", B.Tech, Digital Marketing, 2 Lakhs P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999 |

**వధువు కావలెను**

★గంగపుత్ర (బెస్త)/45 Yrs/5'8"/Hydలో సొంత ఇల్లు కలిగి పిల్లలు లేని డైవర్స్ అయిన వరుడికి Age: 38 Yrs నుండి 42 Yrs మధ్య వయస్సు గల వధువు కావలెను. సంప్ర: 6309325602 (డైరెక్ట్)

★ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్థి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డుకు వ్రాయండి.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-

9848077857


# రుణం కింద కల్యాణలక్ష్మి జమ

**పంట రుణం వడ్డీ కింద రూ.60 వేలు కట్**

**ఆందోళనలో బాధితురాలు సోంబాయి**

**ఇది సర్కారా? రికవరీ ఏజెన్సీనా?.. సర్కారు తీరుపై కేటీఆర్ ఫైర్**



ఇచ్చోడ, జనవరి 25 : ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం లచ్చింపూర్(బీ)గ్రామానికి చెందిన గిరిజన మహిళ పెందుర్ సోంబాయికి ఆరుగురు కూతుళ్లు. ఇటీవల రెండో కూతురు హిరాదేవికి వివాహం చేసింది. కల్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోగా రూ.1,00,116 చెక్కు వచ్చింది. శుక్రవారం డబ్బుల కోసం బ్యాంకుకు వెళ్లగా.. రూ.40 వేలు బ్యాంక్ ఖాతాలో జమ అయినట్టు సిబ్బంది తెలిపారు. బ్యాంక్ మేనేజర్‌ను అడిగితే రెండేండ్ల క్రితం పంట రుణం రూ.1.60 లక్షలు తీసుకోగా, రూ.60 వేలు వడ్డీ కావడంతో అవి కట్ చేశారని తెలుపడంతో ఆందోళనకు గురైంది.

## 'కల్యాణలక్ష్మి'ని వడ్డీకి జమ చేసుకుంటరా?

హైదరాబాద్, జనవరి 25 (నమస్తే తెలంగాణ): కల్యాణలక్ష్మి సొమ్మును వడ్డీ వసూలు కింద పెట్టుకుంటరా? ఇది సర్కారా? రికవరీ ఏజెన్సీయా? అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆడబిడ్డ పెండ్లి చేయడం కష్టం కావద్దని కేసీఆర్ తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి పథకాన్ని వడ్డీ వసూలు స్కీమ్‌గా మార్చడానికి సిగ్గులేదా? అని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి రూ.లక్షలో 60 వేలు బ్యాంకుకు, 40 వేలు లబ్ధిదారునికి ఇస్తారా? అని ధ్వజమెత్తారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, కల్యాణలక్ష్మి సొమ్మును వాడింది నిజమా? కాదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దందాలకు వెళ్లే రేవంత్‌రెడ్డి ఆడపిల్ల పెండ్లి కోసం కేసీఆర్ అమలుచేసిన కల్యాణలక్ష్మి స్కీం జోలికి వెళ్లొద్దని సూచించారు.

**రైతన్నలూ ఆత్మహత్యలు వద్దు..**

ఏడాది కాంగ్రెస్ పాలనలో మళ్లీ తిరోగమనం మొదలైందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. 'సంఘర్షణ మనకు కొత్త కాదు.. మోసం చేయటం కాంగ్రెస్‌కు కొత్తకాదు' అనే విషయాన్ని రైతన్నలు గుర్తుంచుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. 'రైతన్నలారా.. ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదు.. నాగలి ఎప్పుడూ ఒంటరి కాదు.. నాగలి ఈ దేశ భవిష్యత్తు.. జోడెద్దుల మాదిరిగా బీఆర్‌ఎస్ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది' అని భరోసా ఇచ్చారు.

## అప్పు కట్టలేదని ఇంటి ముందు పొయ్యి

దేవరుప్పుల, జనవరి 25 : జనగామ జిల్లా పెదతండాకు చెందిన గుగులోత్ లక్ష్మి 'మహిళా సంఘం' సభ్యురాలు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రుణం తీసుకున్నది. 61వేలు బ్యాంకుకు బకాయి ఉంది. బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం వెంకట్‌రెడ్డి, సీసీ సోమనారాయణ, వీవోఏలు రుణం వసూలు కోసం గుగులోత్ లక్ష్మి ఇంటి ముందు వంటావార్పు చేపడతామని పొయ్యి పెట్టించారు.


పెదతండాలో గుగులోత్ లక్ష్మి ఇంటి బ్యాంకు మేనేజర్ పెట్టించిన పొయ్యి, చిత్రంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్


## 29వ వర్ధంతి
## 26 జనవరి 2025



## డాక్టర్ బి.వి. రావు

~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."

భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 29వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP

వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్

NECC
NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
(Non-Govt. Public Charitable Trust)